క్లుప్తంగా

మరమ్మతులు ప్రారంభం



సాక్షి ఎఫెక్ట్..

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్‌సీ) ఎట్టకేలకు మరమ్మతులు ప్రారంభమయ్యాయి. ఈ నెల 6న పీహెచ్‌సీ పనులు 'ఇంకా అగ్రిమెంట్ స్థాయిలోనే' అనే శీర్షికతో 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు, కాంట్రాక్టర్ పీహెచ్‌సీలో వెంటనే పనులు ప్రారంభించారు. శనివారం ఎలక్ట్రికల్, పైప్‌లైన్ పనులు చేపట్టారు. అంతర్గత పనులు పూర్తయిన వెంటనే కూలిన ప్రహరీ స్థానంలో కొత్తది నిర్మించనున్నారు.

స్తంభాలను సరిచేశారు

సాక్షి ఎఫెక్ట్..



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలో వంగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న వైర్లను ట్రాన్స్‌కో అధికారులు సరిచేస్తున్నారు. ఈ నెల 8న 'సాక్షి'లో వంగిన విద్యుత్ సంభాలు, వేలాడుతున్న వైర్లపై ప్రచురితమైన 'పొంచి ఉన్న ప్రమాదం' కథనంపై విద్యుత్ సిబ్బంది స్పందించారు. అన్నారం వద్ద పొలాల్లో వంగిపోయిన హెవీ లైన్ స్తంభాలను ట్రాక్టర్ సహాయంతో లాగి సరి చేశారు. అలాగే మారంపల్లి వద్ద వేలాడుతున్న తీగలను పైకి లేపారు. ట్రాన్స్‌కో అధికారులు చర్యలు చేపట్టడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ట్రైనింగ్ సర్టిఫికెట్ల అందజేత



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో గత 40 రోజులుగా మగ్గం వర్క్‌లో పేద మహిళలకు స్వచ్ఛంద సంస్థ వావ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన మహిళలకు శనివారం సంస్థ నిర్వాహకులు ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాంచంద్రన్ మాట్లాడుతూ.. మగ్గం వర్క్‌లో శిక్షణ పొందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రోగ్రాం ఆర్గనైజర్ కొత్తపల్లి రమేష్, నాగరాణి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణవేణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మణి పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన



రుద్రూర్: మోస్రా మండలం చింతకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతినగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పిట్ల శ్రీరాములు పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. దశల వారీగా బిల్లులు వస్తాయని, త్వరలో రూ.3లక్షల పథకం కూడా రాబోతోందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ నాగుల స్వామి, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సాయగౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు లింగయ్య ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలి

రెంజల్(బోధన్): మండలంలో ఇసుక అక్రమ రవాణాను అధికారులు నియంత్రించాలని జెడ్పీటీసీ మేక విజయ ఒక ప్రకటనలో సూచించారు. బోధన్, రెంజల్ మండలాల నుంచి నిత్యం వందల టిప్పర్లు రెంజల్ మండలం మీదుగా పలు ప్రాంతాలకు తరలివెళుతుందన్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ విషయమై త్వరలో కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

రేపు బోధన్‌లో అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం

బోధన్: పట్టణంలోని అప్సాఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా తన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు అకాడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులు, సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. నియోజకవర్గం పరిధిలో ఎస్సెస్సీ, ఇంటర్ సహా పలు పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేయనున్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల

- చిక్లీలో ముందుకు సాగని మన ఊరు–మన బడి పనులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు



అర్ధాంతరంగా నిలిచిన చిక్లీ పాఠశాల అభివృద్ధి పనులు

మాక్లూర్: మండలంలోని చిక్లీ ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. ఈ పాఠశాల భవనంలో ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. భవనం నిర్మించిన కొన్నేళ్లకే గోడలకు పగుళ్లు ఏర్పడి, వేసిన స్లాబుకు రంధ్రాలు అవడంతో కొద్దిపాటి వర్షానికే గదులన్నీ జలమయం అవుతున్నాయి. దీంతో ఇటీవల గ్రామాభివృద్ధి కమిటీ మరమ్మతులు చేయించిన ఫలితం లేకుండా పోయింది.

బిల్లుల పెండింగ్‌తో అసంపూర్తిగా మరమ్మతులు

విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఈ పాఠశాలను మన ఊరు మన బడికి ఎంపిక చేసి రూ: 8.50 లక్షలు, ఎన్ఆర్‌జీఎస్ నుంచి రూ: 16 లక్షల నిధులు మళ్లించి మొత్తం రూ: 24. 50 లక్షలతో పాఠశాల మరమ్మతులు చేపట్టారు. కాంట్రాక్టర్ ప్రారంభంలో చురుకుగా పనులు చేపట్టినా, ప్రస్తుతం ఎక్కడి పనులు అక్కడే నిలిపోయాయి. ఇదేమిటి అని ప్రశ్నిస్తే పనులు చేసినా బిల్లులు రానప్పుడు తానేమి చేయాలంటున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇదే విషయమై కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా రూ: 10 లక్షల పని చేస్తే రూ: 3లక్షల బిల్లు వచ్చాయని, దీంతో నాలాంటి చిన్న కాంట్రాక్టర్ పనులు ముందుకు ఎలా సాగిస్తాడని వెల్లడించారు. పాఠశాల మరమ్మతులు పెండింగ్‌లో పడటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటమే కాకుండా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని ప్రధానోపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి, పనులు పూర్తి చేయించాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



పగుళ్లు ఏర్పడిన తరగతి గది



అధ్వానంగా మారిన మరుగుదొడ్డి

అధికారులు స్పందించాలి..

గతంలో నిర్మించిన పాఠశాల భవనం పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరుకుంది. మరుగుదొడ్లు పని చేయడం లేదు. ఫలితంగా పాఠశాలకు వెళ్లే పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులు రాకపోవడంతో మన ఊరు మన బడి పనులు నిలిచిపోయాయి. కొన్ని గదులు ఏ సమయంలోనైన కూలిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి పాఠశాల మరమ్మతులను త్వరగా పూర్తి చేయించాలి.

–భోజన్న,
మాజీ ఎంపీటీసీ, చిక్లీ

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి





కోటగిరిలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు.. ఆర్మూర్ పట్టణంలో..

రుద్రూర్: జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. జీపీ కార్మికులు తమ డిమాండ్ల సాధనకు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడో రోజుకు చేరింది. కోటగిరిలోని సమ్మె శిబిరాన్ని నన్నేసాబ్ సందర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ.. జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు పోశెట్టి, సాయిలు, ఆనంద్, గంగారాం, సాయవ్వ, లింగమ్మ, సావిత్రి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ నాయకులు సూర్య శివాజీ, ఎల్లయ్య శిబిరాన్ని సందర్శించి, మాట్లాడారు. జీపీ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి ఆర్మూర్ నుంచి పోటీ చేయాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశరం భూమేశ్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి ఆర్మూర్ నుంచి పోటీ చేస్తే భారీ మెజార్టీతో గెలుస్తారని, పార్టీ అధిష్టానం టికెట్ ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు ఉందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడంతో పాటు అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఇంకా ఉన్నాయన్నారు. నాయకులు సాయన్న, గడ్డం చిన్నారెడ్డి, ఫరీద్, లోక గంగారెడ్డి, స్రవంతి, తదితరులున్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆధ్యాత్మికం..

ఘనంగా మహాలక్ష్మి పండుగ



బోధన్: సాలూర మండల కేంద్రంలో శనివారం రాత్రి మహాలక్ష్మి అమ్మవారి పండుగ ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలు ఆదివారం మధ్యాహ్నం వరకు కొనసాగనున్నాయి. అంతకుముందు శుక్రవారం వేడుకలను ప్రారంభించేందుకు మహాలక్ష్మి మందిరంలో గ్రామ దేవతల పేరుతో ముడుపులు వేశారు. వేడుకల నిర్వహణకు గ్రామపెద్దలు ఏర్పాట్లు పూర్తి చేశారు. మందిరం వద్ద నుంచి రాత్రి సమయంలో డప్పువాయిద్యాలతో వడ్రంగుల ఇంటికి వెళ్లి అమ్మవారి ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి ప్రతిమలను తీసుకొని గ్రామంలో వివిధ ప్రాంతాల్లో గల మందిరాల్లో అమ్మవారి ప్రతిమలను ప్రతిష్టిస్తారు. ఆఖరికి మహాలక్ష్మి మందిరానికి చేరుకుంటారు.

బోధన్‌లో గురుధర్మ భిక్ష



బోధన్: పట్టణంలోని పలు కాలనీల్లోగల వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యుల నివాసాల్లో శనివారం జంగమ గురువుల సాంప్రదాయిక ధర్మ భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జంగమ గురువులకు పాద పూజ చేసి, ధర్మ భిక్షను సమర్పించారు. ఎన్నో విశిష్టతలు కలిగిన వీరశైవ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని జంగమ గురువులు అన్నారు. హైందవ సంస్కృతిలో వీరశైవ ధర్మానికి ప్రత్యేక ప్రాతినిధ్యం ఉందని పేర్కొన్నారు. ఆయా మఠాల నిర్వాహకులు పురాణే అజయ్‌కుమార్, రాజేందర్ ,నర్సింగ్ అప్ప,శంకరప్ప, దిలీప్ కుమార్, శివ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రైతుల రిలే దీక్షలు

రెంజల్(బోధన్): రెంజల్ మండల కేంద్రంలో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 11వ రోజు శనివారం కొనసాగాయి. ఈసందర్భంగా రైతులు సమ్మె శిబిరం నుంచి గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. పాలకులు బందల్ల రోడ్డు పనులు పూర్తి చేయించేలా కనువిప్పు కలిగించాలని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. బోయి సంఘం ప్రతినిధులు పాముల శంకర్, పిల్లి రాజన్న, పెద్దబోయి ఆజన్న, శంకర్, గంగాధర్, శ్రీనివాస్, చుక్కరాజుగౌడ్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న రైతులు

సంక్షిప్తం

పుస్తక పఠనంపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాలలో విద్యార్థుల తల్లితండ్రులకు శనివారం పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి వన్ లెర్న్ డైరెక్టర్ రంజిత్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటి దగ్గర ఎలా విద్యాభ్యాసం చేయించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ దాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు చేయూత



మాక్లూర్: మండల కేంద్రానికి చెందిన నిరుపేదలు పల్లె గంగాధర్‌తో పాటు, అమ్రాద్ గ్రామానికి చెందిన సుమలత అనే బాధిత మహిళకు ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పైడి సుచరితరెడ్డి రూ: 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. సంస్థ సభ్యులు మోహన్, రమేష్, నరేష్ గ్రామస్తులు ఉన్నారు.

నేడు రుద్రూర్‌లో బోనాల పండుగ

రుద్రూర్: మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగ నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు.

వరంగల్ సభకు తరలిన బీజేపీ నేతలు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ నుంచి శనివారం ఉదయం బీజేపీ నాయకులు వరంగల్‌లోని మోదీ సభకు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. నాయకులు జెస్సు అనిల్, పాలేపు రాజు, నరేష్, ఖాందేష్ సత్యం, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గురుపూజోత్సవం



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో శనివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యనిర్వాహకుడు దస్తగిరి మాట్లాడుతూ.. గురువును మించిన దైవం లేదని, గురువును పూజించాలన్నారు. గురువు గొప్పతనాన్ని వివరించారు. స్వయం సేవకులు భరత్, స్వరూప్, దినేష్, గంగాధర్, గోపినాథ్, ప్రతాప తదితరులు పాల్గొన్నారు.

ఊర పండుగ ఏర్పాట్ల పరిశీలన

నిజామాబాద్ సిటీ: నగరంలో నేడు జరుగనున్న ఊరపండుగకు సంబంధించి గ్రామ దేవతల ప్రతిమల తయారీ ప్రక్రియను శనివారం శివాజీనగర్ మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఈసందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. నగరంలోని అశోక్‌నగర్ వడ్లదాతిలో తొమ్మిది ప్రాంతాల్లో ప్రతిష్టించే గ్రామ దేవతల విగ్రహాల తయారీ పూర్తయిందన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్సార్







డొంకేశ్వర్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. ఆలూర్ గ్రామంలో.. ఆర్మూర్ పట్టణంలో..

డొంకేశ్వర్/పెర్కిట్/ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/బోధన్/వర్ని/బాల్కొండ/కమ్మర్‌పల్లి/వేల్పూర్: సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మానాల పాల్గొని, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా వైఎస్సార్ కృషి వల్లేనన్నారు. అలాగే వివిధ మండలాల్లో కాంగ్రెస్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆయన సేవలను కొనియాడారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రుద్రూర్‌లో..



సాలంపాడ్ క్యాంప్‌లో..



ముప్కాల్‌లో..



వేల్పూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..



మెండోరాలో..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



పెర్కిట్(ఆర్మూర్): అంకాపూర్ గ్రామంలోని పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. ఉప సర్పంచ్ మచ్చర్ల కిశోర్‌రెడ్డి, ఎంపీటీసీలు గంగారెడ్డి, మహేందర్, ముక్తార్, సొసైటీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల ఎల్‌వోసీ..



బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన తనుశ్రీ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. దీంతో శనివారం బాధితురాలికి హైదరాబాద్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం కోసం రూ.2 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ జక్కు రాజేశ్వర్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించింది



రోడ్డును పరిశీలిస్తున్న సునీల్‌రెడ్డి, తదితరులు



మోర్తాడ్: బాల్కొండ నియోజకవర్గంలో సాగుతున్న రోడ్ల పునరుద్ధరణ పనుల్లో నాణ్యత లోపించిందని ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని వద్యాట్, దోన్‌పాల్‌ల మధ్య నెల రోజుల కింద పునరుద్ధరించిన రోడ్డు దెబ్బతినగా వీటిని శనివారం ఆయన పరిశీలించారు. చిన్న వర్షానికే రోడ్లు ధ్వంసం కావడం చూస్తుంటే డబ్బుల మీద ధ్యాస తప్ప, పనుల నాణ్యతపై బీఆర్ఎస్ నాయకులకు శ్రద్ధ లేదని అర్థం అవుతుందన్నారు. దీనికి మంత్రి ప్రశాంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఇన్‌సీడియోస్-(తెలుగు) – 10.45, 04.20, 9.45
పీఎం (తెలుగు)- 1.15
ఎస్‌పీవై (తెలుగు)-6.50

స్క్రీన్-2 – సామజవరగమన – 10.00, 4.00, 7.00, 10.00, రుద్రంగి-1.00

స్క్రీన్-3 – రంగబలి – 10.40, 1.35, 07.25, 10.20, ఓ సాథియా- 4.30

స్క్రీన్-4 – ఎస్‌పీవై (తెలుగు)- 11.00, భాగ్ సాలే-1.55, 10.10
లీలీ(తెలుగు) – 4.35
సర్కిల్(తెలుగు)-7.20



వానరాల జలకాలాట

ఉక్కపోతతో సతమతమైన ప్రజలకు గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉక్కపోత నుంచి ఊరట కలిగించాయి. అలాగే వానరాలు సైతం కురుస్తున్న వర్షాలకు సేదతీరుతున్నాయి. గోల్‌బంగ్లా ప్రాంతంలో ఓ ఇంటి నిర్మాణం చేపడుతున్న బంగ్లాపై నిలిచిన వర్షపునీటిలో వానరాలు ఇలా ఆటలు ఆడుతూ సేదతీరాయి. – ఆర్మూర్‌టౌన్